అయోధ్య ప్రసాదం పంపిణీ

ఝరాసంగం, ఫిబ్రవరి 3: సమాజంలో ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికత, సేవాభావం కలిగి ఉండాలని బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శిఖామణి అవధూతగిరి మహారాజ్, ఉత్తర పీఠాధిపతి సిద్ధేశ్వరస్వామి అన్నారు. శనివారం పైడి ఎల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అయోధ్య శ్రీరాముడి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

కార్యక్రమంలో ట్రస్ట్ ఇన్‌చార్జి కృష్టారెడ్డి, నాయకులు చంద్రకాంత్, వెంకటేశం, విశ్వనాథ్‌యాదవ్, దుర్గయ్య, శ్రీనివాస్, ఓంకర్, శివకుమార్, రాములు, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.



శ్రీ రాముల వారి ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పైడి ఎల్లారెడ్డి

చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలి

హైకోర్టు న్యాయమూర్తి గిరిజాప్రియదర్శిని

సంగారెడ్డి అర్బన్ 3: విద్యార్థులు భావిభారత పౌరులుగా ఎదిగి దేశానికి వెలుగులు నింపాలని తెలంగాణ హైకోర్టు, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి గిరిజాప్రియదర్శిని అన్నారు. శనివారం సంగారెడ్డి మండలం ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజీలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ముసలితనంలో ఉన్న తల్లిదండ్రులను పోషించే బాధ్యత ఇద్దరికీ ఉంటుదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానన్యాయమూర్తి ప్రభాకర్‌రావు, అదనపు కలెక్టర్ మాధురి, ఎస్పీ రూపేశ్, సబ్ జడ్జీలు, అధికారులు ఉన్నారు.

భరోసా కేంద్రం తనిఖీ

సంగారెడ్డి, ఫిబ్రవరి 3: భరోసా కేంద్రం బాధిత మహిళలకు అండగా నిలుస్తుందని ఎస్పీ రూపేశ్ అన్నారు. శనివారం హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి గిరిజాప్రియదర్శిని దంపతులు పట్టణంలోని భరోసాకేంద్రాన్ని సందర్శించారు. న్యాయమూర్తికి ఎస్పీ రూపేశ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. జిల్లాలో భరోసాకేంద్రం ప్రారంభమై మూడేండ్లు అవుతుందని, జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదైన 378పోక్సో, లైంగికదాడి కేసుల్లో భరోసా సిబ్బంది అందించిన సేవలను, బాధిత మహిళలకు తక్షణసాయంగా అందించే పరిహారంపై హైకోర్టు న్యాయమూర్తి గిరిజాప్రియదర్శినికి ఎస్పీ వివరించారు.

వైకుంఠపురంలో పూజలు

జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి గిరిజాప్రియదర్శిని దంపతులు వైకుంఠపురంలోని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దైవసన్నిధిలో పూజలు చేయించారు. హైకోర్టు న్యాయమూర్తి వెంటా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి గిరిజాప్రియదర్శిని

విద్యార్థులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

ప్రత్యేకాధికారుల శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

చదువుతోనే సమాజాభివృద్ధి

- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి
- కలెక్టరేట్‌లో పంచాయతీ ప్రత్యేక అధికారులకు శిక్షణ
- గ్రామసభలు సజావుగా నిర్వహించాలి

సంగారెడ్డి, ఫిబ్రవరి 3: చదువుతోనే సమాజాభివృద్ధి సాధ్యమని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ప్రిన్స్ పైప్స్ ఇండస్ట్రీ సహకారంతో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆడపిల్లల ఉన్నత చదువులకు ఆర్థిక చేయూత(స్కాలర్‌షిప్స్)అందించే కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకుముందు ప్రిన్స్ పైప్స్ యాజమాన్యం, మహిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరికీ విద్య అత్యంత ప్రధానమైనదన్నారు. అమ్మాయిలు తప్పనిసరిగా చదువుకొని లక్ష్యంతో ముందుకెళ్లాలని సూచించారు. సదాశివపేట మండలంలోని వెంకటాపూర్, కోనాపూర్, వెల్టూరనిజాంపూర్, నందికంది, పెద్దాపూర్, కోల్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థుల్లో చురుకైన 50మంది బాలికలను గుర్తించి పదోతరగతి తదుపరి చదువు కొనసాగించడానికి ఆర్థిక చేయూతగా ఒక్కొక్కరికీ రూ. 10వేల(స్కాలర్ షిప్స్)ను అందిస్తామన్నారు. ఈ స్కాలర్ షిప్పులను విద్యార్థుల ఖాతాలో జమచేస్తారని డీఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం 412మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్, పెన్నులు తదితర కిట్లను అందజేశారు. 7 పాఠశాలల్లో గుర్తించిన 50మంది పదోతరగతి విద్యార్థులకు సంబంధించిన రూ. 5లక్షల చెక్కు, విద్యార్థులకు బాగ్‌లను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో దండె అంజయ్య, పరిశ్రమ ప్రతినిధులు, మహిత స్వచ్ఛంద సంస్థప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారులు బాధ్యతగా పని చేయాలి

ప్రత్యేకాధికారులు బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. గ్రామ పాలనకు సంబంధించి అన్ని విషయాలపై అవగాహనతో అధికారులు పని చేయాలని, గ్రామసభలు సజావుగా నిర్వహించాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా, పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. మార్చి 31లోగా వందశాతం ఆస్తిపన్ను వసూలు కావాలన్నారు. పంచాయతీల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకాధికారులు సందర్శించి, కనీస మౌలిక సదుపాయాల కోసం అవసరమైన ప్రతిపాదనలు పంపాలన్నారు. కమ్యూనిటీ అసెట్స్‌పై దృష్టిసారించి, మంజూరైన పనులు పూర్తి చేయించాలని, ప్రారంభం కాని పనులు ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీపీవో సురేశ్‌మోహన్, జడ్పీసీఈవో ఎల్లయ్య, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ సమావేశం

పటాన్ చెరు, ఫిబ్రవరి 3: పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఆదివారం బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం జరగనున్నది. ఉదయం 10 గంటలకు నిర్వహించే నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని ఆయా స్థాయిల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

బీజేపీని పటిష్టం చేద్దాం

కోహీర్, ఫిబ్రవరి 3: పార్లమెంట్ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేద్దామని పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకుడు సుధీర్‌భండారీ అన్నారు. శనివారం మండలంలోని కవేలి గ్రామంలో బీజేపీ ముఖ్యనాయకులతో కలిసి గావ్ ఛలో.. గర్ ఛలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటా వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు వైద్యనాథ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ శంకర్‌రెడ్డి, సతీశ్, పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్ విడుదల

చౌటకూర్, ఫిబ్రవరి 3: కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న తలపెట్టిన అఖిల భారత సమ్మె పోస్టర్‌ను విడుదల చేశారు. చౌటకూర్ మండలం శివంపేట శివారులోని చార్మినార్ బీరు పరిశ్రమలో శనివారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బాగారెడ్డి ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్, కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్మికులకు కనీస వేతనం నిర్ణయించి, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ప్రధాని నరేంద్రమోదీ కార్మికుల హక్కులను కాలరాస్తూ, పెట్టుబడిదారులు, కార్పొరేట్ వ్యవస్థకు పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం విఫలమైందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ప్రసన్నరావు, నాగభూషణం, చంద్రయ్య పాల్గొన్నారు.

కేబుల్స్ చోరీ చేస్తే కఠిన చర్యలు

న్యాల్‌కల్, ఫిబ్రవరి 3: వ్యవసాయ పొలాల వద్ద ఉన్న పంపుసెట్ల కేబుల్స్ చోరీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హద్నూర్ ఎస్ఐ రామానాయుడు తెలిపారు. శనివారం గ్రామ సమీపంలోని పొలాల్లో కేబుల్స్ చోరీ జరిగిన పంపుసెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాయకష్టం చేసి పంటలు పండించే రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. వ్యవసాయ పొలాల వద్ద కేబుల్స్ చోరీ చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీటీసీ సలీం, పోలీసు సిబ్బంది, రైతులు ఉన్నారు.

పంపుసెట్లను పరిశీలిస్తున్న ఎస్ఐ

పోలీస్ సిబ్బంది ఫిట్‌గా ఉండాలి

సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేశ్

సంగారెడ్డి, ఫిబ్రవరి 3: పోలీసులు ఫిజికల్ ఫిట్‌నెస్‌తో ఉండాలని, అందుకోసం ప్రతి శనివారం వీక్లీ పరేడ్‌ను ప్రారంభించామని ఎస్పీ రూపేశ్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ మైదానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది, హోంగార్డ్ సిబ్బందికి ఆర్మ్‌డ్ రిజర్వ్ డీఎస్పీ నరేందర్ ఆధ్వర్యంలో ఆర్ఐ రాజశేఖర్‌రెడ్డి పోలీసుపరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వీక్లీ పరేడ్‌తో సిబ్బందికి ఫిజికల్ ఫిట్‌నెస్‌తోపాటు రోజువారీ విధుల్లో భాగంగా మెళకువలు, డ్రిల్స్ ప్రాక్టీస్ చేయిస్తామన్నారు. ప్రతిరోజూ వ్యాయామం ఆరోగ్యానికి శ్రేయస్కరంగా ఉంటుందని, సిబ్బంది, అధికారులు రోజూ వ్యాయామం చేయాలన్నారు. సిబ్బంది కి ఏవైనా సమస్యలు ఉంటే ఈ పరేడ్‌లో అధికారులకు విన్నవించుకోవడానికి వీలుంటుందని, పోలీసులు మంచిజీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి, జిల్లాకు, రాష్ట్ర పోలీసుశాఖకు మంచిపేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు.

వ్యాయామం చేస్తున్న ట్రాఫిక్ పోలీసు సిబ్బంది

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ఎస్పీ చెన్నూరి రూపేశ్ అన్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ ఈ ఏడాది ఆపరేషన్ స్మైల్-10లో భాగంగా 66మంది బాలలను గుర్తించామని వెల్లడించారు. బాలలను కార్మికులుగా పెట్టుకున్న యజమానులపై 27కేసులు నమోదు చేసి 55 మంది బాలలకు, 11మంది బాలికలకు బాల కార్మిక వ్యవస్థ నుంచి విముక్తి కల్పించామన్నారు. అందుకు కృషిచేసిన అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. బాల కార్మికులను గుర్తించేందుకు 2014సంవత్సరం నుంచి పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను ప్రతి ఏడాది జనవరి, జూలైలో రెండు దఫాలుగా వివిధ శాఖల సమన్వయంతో పకడ్బందీగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో గుర్తించిన పిల్లలను చదివించడం, లేదా వారి తల్లిదండ్రులకు అప్పగించి చదువు నేర్పించాలని సూచిస్తామన్నారు. ఎవరైన బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 నంబర్‌కు సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు.

పాత పంటలను కాపాడుకుందాం..

న్యాల్‌కల్,ఫిబ్రవరి 3: పాత పంటల్లో పోషకాలు అధికంగా ఉంటాయని డీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని రేజింతల్‌లో పాతపంటల జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాత పంటలైన తైదలు, కొర్రలు, సామలు, సజ్జ, జొన్న, పెసర, మినుము తదితర పంటల్లో అనేక పోషకాలు అధికంగా ఉంటాయని, వాటిని కాపాడుకునేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వం పాతపంటలకు మద్దతుధర కల్పించాలన్నారు. మాజీ సర్పంచ్ కుతుబొద్దీన్, గ్రామ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువులతో పండించే పంటలతో అనేక రోగాలు వస్తాయన్నారు. సేంద్రియ ఎరువులతో పంటలను పండించుకొని మనందరి ఆరోగ్యంతోపాటు భూమి, వాతావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్రతి రైతూ పాత పంటలు సాగు చేయాలని సూచించారు.

అనంతరం డీడీఎస్ మహిళా సంఘాల సభ్యులు, మహిళాలు కోలాటం, చిటికెల రామాయణం, ఆటపాటలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పాతపంటల విత్తనాలతో కూడిన ఎడ్లబండ్లతో ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో డీడీఎస్ సిబ్బంది జనరల్ నర్సమ్మ, మంజూల, నర్సమ్మ, లక్ష్మమ్మ, పూలమ్మ, వినయ్‌కుమార్, సురేశ్, నాగమ్మ, కమలమ్మ, చంద్రమ్మ, గ్రామ మహిళా రైతులు పాల్గొన్నారు.

జాతరలో ఎడ్లబండ్లకు స్వాగతం పలుకుతున్న ప్రజాప్రతినిధులు, డీడీఎస్ మహిళలు

'పల్లెకు పోదాం పదండి'

జిన్నారం, ఫిబ్రవరి 3: జిన్నారంలో పల్లెకుపోదాం పదండి కార్యక్రమంపై శని వారం బీజేపీ వర్క్‌షాప్ నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికే పల్లెకు పోదాం కార్యక్రమాన్ని పార్టీ చేపట్టిందన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఒక నాయకుడు, ఒక కార్యకర్త 24గంటలు ఆ పోలింగ్ బూత్‌లోనే ఉండాలని, అక్కడే బస చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు దోమడుగు రమేశ్, మధుసూదన్‌రెడ్డి, శంకర్, రాజు,జగన్‌రెడ్డి, కృష్ణ, లక్ష్మణ్, వెంకటేశ్, పద్మారావు, నరసింహారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్వారీలపై ఉక్కుపాదం

పటాన్‌చెరు, ఫిబ్రవరి 3: పటాన్‌చెరు మండలం లక్డారంలోని సర్వేనెంబర్ 738లో నిర్వహిస్తున్న క్వారీని టాస్క్‌ఫోర్స్ అధికారులు శనివారం సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా క్వారీ నిర్వహణ జరుపుతున్నారని తేలడంతో క్వారీ సీజ్ చేశామని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్డీవో రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ క్వారీ యజమానులు తీసుకున్న అనుమతులు సంవత్సరం క్రితమే పూర్తికావడంతో క్వారీపై చర్యలు తీసుకున్నట్లు మీడియాకు వెల్లడించారు. త్వరలోనే క్రషర్లు, క్వారీలపై తయారు చేసిన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. అక్రమ మైనింగ్ చేస్తున్న క్వారీలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కల్హేర్, ఫిబ్రవరి 3 : గ్రామీణ ప్రజలు పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ శాఖ సంగారెడ్డి డివిజన్ ఏఎస్పీ త్రిపాఠి కోరారు. నిజాంపేట్ మండలంలోని రాంరెడ్డిపేట్‌లో ఇంటింటికీ తిరుగుతూ పోస్ట్ ల్ శాఖ ద్వారా అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం సబ్ పోస్టాఫీస్ లో సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సుకన్య సమృద్ధి యోజన పథకం పుట్టిన ఆడబిడ్డకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. నెల వయస్సు నుంచి 10ఏండ్లలోపు ఆడపిల్లలు అర్హులన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవించే ప్రతి కుటుంబం పోస్టాఫీస్‌లో ఖాతా తీసుకోవాలని కోరారు. పింఛన్లు, ఉపాధి బిల్లులు, ఉత్తరాల బట్వాడతోపాటు వివిధ సేవలను అందిస్తున్నామన్నారు. గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌తో కుటుంబానికి దీమా ఉంటుందన్నారు.

మాజీ సర్పంచులను సత్కరించిన ఎమ్మెల్యే

మాజీ సర్పంచులను ఘనంగా సన్మానిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, ఫిబ్రవరి 3: ప్రజాస్వామ్యంలో పదవులు అత్యంత బాధ్యతతో కూడుకున్నవని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తే ప్రజల ఆశీర్వాదం పొందవచ్చని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్‌లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో మాజీ సర్పంచులను సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులను శాలువా, మెమొంటోతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఐదేండ్ల పాటు గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో ఐదు, ఆరునెలలపాటు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ఆలోచన లేదని, అప్పటివరకు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి బాధ్యతతో పనిచేయాలన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ది కాలంలో ప్రతి పల్లెను ప్రగతికి ప్రతీకగా తీర్చిదిద్దామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న చర్యల మూలంగా జాతీయస్థాయి అవార్డులు సైతం తెలంగాణ పల్లెలు అందుకున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు దేవానందం, సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి, ప్రవీణవిజయభాస్కర్ రెడ్డి, జడ్పీటీసీలు సుప్రజావెంకట్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుమార్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన

రామచంద్రాపురం, ఫిబ్రవరి 3: రోడ్డు భద్రతపై వాహనదారులకు పటాన్‌చెరు మోటర్ వెయికిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ రాజమహమ్మద్ అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం ఆర్సీపురం డివిజన్‌లోని హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వాహనదారులకు ఎంవీఐ షేక్ రాజామహమ్మద్ పలు సూచనలు చేశారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనాలకు పొల్యూషన్, టైర్లు, టైర్లల్లో గాలి చెక్ చేసుకుంటూ ఉండాలన్నారు. కారు నడిపేటప్పుడు సీటుబెల్ట్, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. అనంతరం వాహనాలకు రోడ్డుభద్రత స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో సిబ్బంది అరుణ్, నర్సింహులు, సుధీర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా యువకుడు మృతి

చౌటకూర్, ఫిబ్రవరి 3: మండలంలోని బొమ్మారెడ్డిగూడెంలో శుక్రవారం రాత్రి ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. జోగిపేట సీఐ నాగరాజు కథనం ప్రకారం.. బొమ్మారెడ్డిగూడెం తండాకు చెందిన మూడ్ ప్రవీణ్(27) అదే తండాకు చెందిన ఇద్దరు స్నేహితులతో కలిసి బెల్టుషాపులో మద్యం కొనుగోలు చేసి తాగారు. అనంతరం ప్రవీణ్ సొంత వ్యవసాయ పొలం వద్ద తెల్లవారేసరికి శవమై కనిపించాడు. శనివారం ఉదయం వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు వెతకగా, పొలం వద్ద శవమై కనిపించారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించారు. ప్రవీణ్‌ను హత్య చేశారంటూ కుటుంబసభ్యులు, బంధువులు ఆందోళన చేపట్టారు. దోషులు తేలేవరకు మృతదేహాన్ని తరలించేదిలేదంటూ అడ్డుకున్నారు. ఘటనాస్థలాన్ని జోగిపేట సీఐ నాగరాజు, పుల్కల్ ఎస్ఐ పాటిల్‌క్రాంతికుమార్ సందర్శించారు.

మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహిస్తేనే అన్ని విషయాలు బయటకు వస్తాయని, ఇందుకు కుటుంబసభ్యులు సహకరించాలని పోలీసులు కోరారు. దీంతో సంగారెడ్డిలోని ప్రభుత్వ దవఖానకు తరలించారు. ఘటనాస్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి ఆనవాళ్లను సేకరించారు. సీఐ నాగరాజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా దర్యాప్తు జరిపించి దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు. మృతుడికి ఇద్దరు భార్యలు మాధురి, సంధ్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ప్రవీణ్ స్నేహితులను పోలీసులకు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కుటుంబసభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ నాగరాజు తెలిపారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ నాగరాజు

మేధాశక్తిని వెలికితీయాలి

సంగారెడ్డి, ఫిబ్రవరి 3: విద్యార్థుల్లో మేధాశక్తిని వెలికితీసేందుకు సోషల్ టాలెంట్ పరీక్ష ఉపయోగపడుతుందని వాసవి మాఇల్లు స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అనంతకిషన్ తెలిపారు. శనివారం పట్టణంలోని బైపాస్ రోడ్డు పాత డీఆర్‌డీఏ ప్రాంగణంలో విద్యార్థులకు సోష ల్‌టాలెంట్ పరీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డీఈవో వెంకటేశ్వర్లు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు యాదగిరి హాజరయ్యారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతిని అందజేసి అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం అధ్యక్షురాలు సునీతాకన్నా, కార్యదర్శి రాంరెడ్డి, లింబోజి, జిల్లాసైన్స్ అధికారి సిద్ధారెడ్డి, వాసవి మా ఇల్లు సంస్థ ఉపాధ్యక్షుడు మ్యాడం రాధాకిషన్, చీకోటి దయాకర్, కార్యదర్శి పుల్లూరి ప్రకాశ్, ప్రతినిధులు విద్యాసాగర్, వెంకటేశం, భాస్కర్, విజయ్, ప్రసాద్, ప్రదీప్, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసిన డీఈవో వెంకటేశ్వర్లు

PUBLIC NOTICE

All are hereby put to notice that Mr. P. Devender Reddy, S/o. Venkat Reddy and Mr. K Buchi Reddy, S/o. K. Agam Reddy both are partners of M/s Sree Shakthi Infra Projects are the the absolute owners & possessors and executed Agreement of Sale with my clients, Mr. Venkata Krishna Rao, Mr. Andhavarapu Nagaraju, Mr. Chandika Gangajala Rao, & Mrs. Mohammad Afzal Parveen and offered the following property to my clients and my clients has accepted the said offer as genuine in good faith. Hence if anybody has any objection of any kind against the said sale transaction, they shall intimate in writing to the below given address within 10days of this publication. If no objection is received, my client would assume the said property as undisputed and bonafide and would proceed to enter and complete the sale transaction and any claim/interest of any kind thereafter would not bind my client.

Property details:

All that open Plot No. 7, admeasuring 121.4 Square yards, open Plot No. 8 admeasuring 223.8 Square yards and open Plot No. 10 admeasuring 121.4 Square yards thus the total admeasuring 466.6 Square yards situated at HMDA final layout No. 000064/LO/PLG/HMDA/ 2020 dated 18.02.2022 lay out named as "Pancha Thatva" in Survey No's 18, 19, 20, 22, 23, 25, 29, 212/18, 212/19, 212/20, 212/22, 212/23, 212/25, 212/28, 212/29 of Ganapathi guda H/o Pocharam Village, and in Survey Nos. 182 & 183 of Pocharam Village and G.P, Patancheru Mandal, Sangareddy District, Telanagana State.

Sd/- Sreekanth Palateerdhapu
Advocate
406, Lotus Anasuya, Pragati Nagar, JNTU, Kukatpally, Hyderabad-500 090
Mobile: 98495 50131
Email: sriyuja@gmail.com

'పరిచయ్' వేదికతో ప్రయోజనాలు

రాయికోడ్, ఫిబ్రవరి 3: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బాలికలకు పరిచయ్ వేదిక ఎంతో ఉపయోగపడుతుందని కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి దీపిక అన్నారు. శనివారం రాయికోడ్‌లోని కేజీబీవీలో పది రోజులుగా జరుగుతున్న పరిచయ్ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలెక్టర్ ప్రత్యేకంగా రూపొందించిన పరిచయ్ కార్యక్రమం విద్యార్థినులకు ఎంతో దోహదపడుతుందన్నారు.